

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా**

గురువారం, 5 జూన్ 2025

8 పేజీలు

## డిసిసిబి చైర్మన్‌గా

# గన్ని వీరాంజనేయులు ప్రమాణం

**- అభినందించిన జెడ్‌పి చైర్ పర్సన్,ఎమ్మెల్యేలు,ప్రముఖులు**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా గన్ని వీరాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక డిసిసిబి ఆవరణలో బుధవారం సాయంత్రం బ్యాంకు సీఈఓ పి.సింహాచలం గన్ని వీరాంజనేయులు చేత చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. గన్ని వీరాంజనేయులును జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ, పితాని సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, మాజీ మంత్రి మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు,ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఈడా) చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నాయకులు దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు. పలువురు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేసారు.

**- ప్రతి రైతుకు మేలు జరిగేలా రేయింబవళ్లు కృషి -**ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయలు మాట్లాడుతూ ప్రతీ రైతుకు మేలు జరిగేలా రేయింబవళ్లు కృషిచేస్తానని చెప్పారు. ఏలూరు డిసిసిబి చైర్మన్‌గా ఏలూరు జిల్లాలోని రైతాంగానికి, అదేవిధంగా ఆప్కాబ్ చైర్మన్‌గా రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి కృషి చేస్తారన్నారు. తన సమర్ధతను గుర్తించి ఏలూరు డిసిసిబి చైర్మన్ గా అదేవిధంగా ఆప్కాబ్ చైర్మన్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, కూటమి నేతలకు ఆయన కృత్ఞతలు తెలియజేసారు. అధికారుల సహకారంతో ఏలూరు డిసిసిబినిలాభాల బాటలోకి తీసుకువస్తానని గన్ని వీరాంజనేయులు చెప్పారు. జిల్లా సహకార శాఖాధికారి ఏ.శ్రీనివాస్, డిసిసిబి బ్యాంకు జనరల్ మేనేజర్ మాధురి, ఏ జీఎం శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు, ప్రభృతులు పాల్గొన్నారు.



## డిసిఎంఎస్ నూతన చైర్మన్‌గా

# చాగంటి మురళీకృష్ణ ప్రమాణ స్వీకారం

**- అతిథులుగా ఎమ్మెల్యేలు బొలిశెట్టి ,పితాని,పత్సమట్ల, ఆరిమిల్లి,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక డిసియంయస్ గ్రాండు కన్వెన్షన్ హాల్లో డిసియంయస్ నూతన చైర్మన్‌గా చాగంటి మురళీకృష్ణ (చిన్న) బుధవారం ప్రమాణం స్వీకారం చేసి,పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో కష్టపడిన వారికి పదవులు అందుతాయని నిదర్శనం పశ్చిమగోదావరి జిల్లా అన్నారు.కూటమి ప్రభుత్వంకు మరింత చేయూతనివ్వాలని,మరో 10 సంవత్సరాలు కష్టపడితే రాష్ట్రంను

- తరువాయి 2లో..

# సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

**- పోటెత్తిన వైసీపీ శ్రేణులు : వైసిపి జిల్లా అధ్యక్షులు 'ముదునూరి'**





**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో పేదల కోసం అమలు జరిపినపథకాలు కొనసాగించాలని వైయస్సార్ పార్టీ జిల్లాఅధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారంఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు నరసాపురంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం దగ్గర నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ మా ప్రభుత్వంలో అమలు జరిపిన పథకాలుకంటే రెట్టింపు చేస్తానని చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు.ఆపథకాలు అమలు జరపక పోగా ఉన్న పథకాలకు కూడా ఈ ప్రభుత్వం ఎసరు పెట్టిందని విమర్శించారు.ప్రజలకు మంచి చేయమని, మంచి పథకాలు అందించమని మా పార్టీ తరఫున కోరుతున్నామన్నారు. ఏడాది క్రితం ఇచ్చిన హామీలు, అమలు చేయడంతో పాటు,

- తరువాయి 2లో..

## వెన్ను పోటుకు

# బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

**- రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన**

**- జిల్లా వైసిపి అధ్యక్షులు 'దూలం', పార్లమెంట్ అధ్యక్షులు సునీల్**





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలు,అరాచకాలు, అన్యాయాలపై వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం కైకలూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) ఆధ్వర్యంలో పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, వైసీపీ నాయకులు బివి రావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ముందుగా కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్డులో రోడ్లో గల వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద నుండి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల

- తరువాయి 2లో..

# 6 నుంచి పకడ్బందీగా మెగా డిఎస్‌సి పరీక్షలు

**– కంట్రోల్ రూమ్ నెంబర్లు 9030723444, 9505644555**

**– హాల్ టిక్కెట్‌లో తప్పులుంటే సరిదిద్దే అవకాశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 1035 ఉపాధ్యాయ నియామకాల పరీక్ష మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణలో అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఎస్సి పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ ఛాంబర్ నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా విద్య,పోలీస్, విద్యుత్, రవాణ, రెవిన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర అధికారులతో బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే డిఎస్సీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. దీనికోసం సుమారు 17,584 మంది ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. అభ్యర్ధులకు ఏమైనా సందేహాలు లేదా వివరణల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్లను 9030723444, 9505644555 సంప్రదించవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వట్లూరు సిద్ధార్ధ క్విస్ట్ సిబిఎస్ఈ స్కూల్, వట్లూరు సర్ సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోను,దుగ్గిరాలలోని ఏలూరు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ విధానంలో ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు రెండు పూటలా పరీక్ష జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంటన్నర ముందుగా హాజరుకావాలని, హాల్ టిక్కెట్‌తోపాటు తప్పనిసరిగా ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు.అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని,త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదుపాయం ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనేవిధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్‌టిసికి సూచించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంకు వెళ్లుటకు బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే 106 మంది దివ్యాంగులకు అవసరమైన స్క్రైబ్స్ ను ఏర్పాటు చేయుటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ నెల 5వ తేదీన జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను డిఇఓ, ఏలూరు ఆర్డిఓ, ఎన్ఐసి డిఐవో , విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పరిశీలించాలన్నా కలెక్టర్ ఆదేశించారు. ఆర్.టి.సి. బస్టాండ్ నుండి పరీక్షా కేంద్రాలకు అవసరమైన బస్సు సౌకర్యం ఏర్పాట్లను పరిశీలించాలని ఆర్.టి.సి. అధికారులను ఆదేశించారు.

**– తప్పులు సరిదిద్దుకొనే అవకాశం ఉంది** –డిఎస్‌సి హాల్‌టిక్కెట్‌లో ఏమైనా చిన్నతప్పులు నమోదై ఉంటే సరిదిద్దుకొనే అవకాశం ఉందని, వాటికోసం అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సూచించారు. ఏదైతే తప్పు నమోదయ్యిందో, దానికి సంబంధించిన ఒరిజనల్ సర్టిఫికేట్ ను చూపించి, ధృవీకరించిన దాని జెరాక్స్ కాపీని అందజేసి, పరీక్షా కేంద్రంవద్దే సరిచేసుకోవచ్చుననిచెప్పారు. తప్పులు సరిచేయించుకొనేవారు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు, డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, ఆర్.టి.సి. డిపిటివో వరప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

---

## కమ్యూనిటీ హల్ భవన నిర్మాణానికి కృషి చేయాలి



**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్ :** గ్రామం లో కమ్యూనిటీ హల్ భవన నిర్మాణానికి కృషి చేయాలనీ కోటరామచంద్రపురం సర్పంచ్ ఉయికే బుజ్జి కోరారు. మండలం లోని కోటరామచంద్రపురం ఐటిడిఏ వద్ద పి ఓ శ్రీరాములు నాయక్ బుధవారం గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల నుండి వినతులు స్వీకరించారు. ఏజెన్సీ ప్రాంతం లోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వినతిపత్రలు అందజేశారు. కోట రామచంద్రపురం గ్రామంలో సమావేశాలు పెట్టుకోవటానికి తమ గ్రామంలో కమ్యూనిటీ హల్ భవనం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని కోటరామచంద్రపురం సర్పంచ్ ఉయికే బుజ్జి పిఓ శ్రీరాములు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు.గతంలో గ్రామస్తులు అధికారులకు వినతిపత్రలు ఇచ్చినట్టు అయన తెలిపారు. గ్రామస్తులతో కలిసి సర్పంచ్ బుజ్జి పి ఓ శ్రీరాములు నాయక్ కి వినతిపత్రం అందజేశారు.

## ఏఎన్‌ఎంల ఆందోళన :

### డిఎంహెచ్‌ఓకి వినతి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్దా ఏఎన్‌ఎంల ఆందోళన చేపట్టారు. ప్రమోషన్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పి మరల వాయిద చేయడంతో ఏఎన్‌ఎంలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేరే జిల్లాలతో సమానంగా తమకు కౌన్సిలింగ్ నిర్వహించాలని.తమకు కౌన్సిలింగ్ నిర్వహించకుండా డిఎంహెచ్ఓ కార్యాలయం నుంచి కదిలేది లేదంటూ నిరసన వ్యక్తం చేపట్టారు.అనంతరం వినతి పత్రం సమార్పించారు.

# జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై సమీక్ష

**ఉప్పుటేరును ఇరిగేషన్,**

**రెవిన్యూ, అటవీశాఖ అధికారులు తనిఖీ చేయాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టు గేట్లు పనిచేసే స్థితిలో ఉందీ లేనిదీ తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఇరిగేషన్ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం జిల్లాలోని తమ్మిలేరు, ఎర్రకాలువ, కొవ్వాడ కాలువ, మూడు ప్రాజెక్ట్ లకు సంబంధించి సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్లతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పుటేరును ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు, అటవీశాఖ, ఆర్డివోలతో కలిసి సంయుక్త తనిఖీ చేయాలని ఆదేశించారు. తమ్మిలేరు తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో తూడును వారంరోజుల లోపు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. గత వరదల కాలంలో జరిగిన నష్టాలను సంబంధిత అధికారులు ధృవీకరించి ప్రతిపాధనలు వెంటనే సమర్పించాలన్నారు. ఏమైనా లీకేజీలు గమనించబడ్డాయో లేదో సంబంధిత అధికారులు దృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు పట్టణ పరిధిలో వరదల సమయంలో నివాస ప్రాంతాలు ప్రభావితం చేసే అన్ని చెక్ డ్యామ్ ల వంటివి మంచి స్థితిలో ఉన్నాయో లేదో ధృవీకరించాలని ఆదేశించారు. విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో గత సెప్టెంబరు నెలలో వరదలు సంభవించినప్పుడు నూజివీడు నగరపరిధిలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులపై సంభవించిన గండ్లను నాణ్యతతో పూడ్చివేయాలని విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ని ఆదేశించారు. నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పనులను తాత్కాలిక పునరుద్ధరణ కోసం తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్. మోహన్ రావు మాట్లాడుతూ నూజివీడు నగర పరిధిలోని మొగల్ చెరువుయొక్క కాలువలు ఆక్రమణలు మూలంగా ఇరుకు అయిందని దీనిమూలంగా ఇళ్ల ముంపుకు కారణమవుతుంద న్నారు. సమావేశంలో ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ నాగార్జునరావు, విజయవాడ ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్. మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సిహెచ్. దేవప్రకాష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వై. అర్జునరావు, మిగిలినడిప్యూటీఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ నూతన చైర్మన్‌గా చాగంటి మురళీకృష్ణ ప్రమాణ స్వీకారం

**మొదటిపేజి తరువాయి**

మొదటిస్థానంలో నిలపవచ్చన్నారు. పదవులు మరింత బాధ్యతను పెంచుతాయని డిసిసిబి, డిసియంయస్ చైర్మన్ పదవులు ఒకే రోజుపదవి బాధ్యతలు చేపట్టుట శుభ పరిణామం అన్నారు.శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ డిసిసిబి, డిసియంయస్ చైర్మన్లు ఒకే రోజు ప్రమాణ స్వీకారం చేయుట శుభదినం అన్నారు. రెండు పదవులు రైతాంగానికి ఎంతో సేవలు చేసే అవకాశం ఉందన్నారు.పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి రైతు సంక్షేమానికి అహర్నిశలుకృషి చేయాలని అన్నారు.శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి ఏడాది కాలంఅయిందని అన్నారు.ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు విజయ వంతంగా అమలు చేసుకున్నామన్నారు.ఎపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా అనుభవం లేకపోయినా, ప్రజలకు సేవ చేయటమే అర్హతగా భావించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాగంటి మురళీకృష్ణకు పదవిని కట్టబెట్టడం అభినందనీయం అన్నారు.

**– రైతు సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి** –నూతన డిసియంయస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ,లాభసాటి వ్యవసాయాన్ని అందించి రైతు సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నా ప్రజా సేవను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చైర్మన్ గా అవకాశం ఇచ్చారని జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగు సొసైటీకి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల్లా పాలన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం కొందరికి మాత్రమే అందాయని, అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పడిన ధాన్యం సొమ్ము 1637 కోట్ల రూపాయలను చెల్లించి, రైతన్నలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు,డిసియంయస్ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

**మొదటిపేజి తరువాయి**

గత ప్రభుత్వంలోకొనసాగిన పథకాలను ప్రజలకు అందించాల న్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండివైసిపికార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తునహాజరయ్యారు. పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలక మండల్ సభ్యులు పిడిరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీమైలబత్తుల సోనీ,జడ్పిటిసి ఒక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, చినమిల్లి చంద్రశేఖర్, కావలి నాని, దొంగ మురళీకృష్ణ, గమ్మిడి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వెన్ను పోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తాసిల్దార్‌కి మెమో రాండాను సమర్పించారు. ఈ సందర్భంగా దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,లోకేష్ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి మోసం చేశారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుస్తుంది దీనికి నిదర్శనంగా జూన్ 4న వెన్నుపోటు దినోత్సవంగా ఆంధ్ర రాష్ట్ర మొత్తంలో వైఎస్ఆర్సిపి శ్రేణులతో నిరసన కార్యక్రమాలు చేపట్టేరన్నారు. కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కూటమి నాయకులు అబద్ధపు హామీలతో ఇవిఎంలు మేనేజ్ చేసుకునిఅధికారంలోకి వచ్చారు.భ్రమరావతి పేరుతోఅప్పులు చేసి అందరి నెత్తిన పడవేసి కేవలం భ్రమరావతి కోసం మోబిలేషన్ అడ్వాన్స్ ఇచ్చుకొని పర్సంటేజీ తీసుకొనే పనిలో ఉన్నారే తప్ప ప్రజలకి మంచి చేద్దాము,ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపేద్దామని కానీ ఏ కోశానా లేదని, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి నాయకులు బివి రావు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వెన్నుపోటుతో రాష్ట్రం అతలాకుతలం






– పేదలు,నిరుద్యోగులు,మహిళలు,రైతులు,తల్లులను వెన్నుపోటు పొడిచారు

**నూజివీడు,మేజర్ న్యూస్** : ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పాలనలో రాష్ట్రం కోలుకోలేని విధంగా అతలాకుతలం అయిందని, పేదలకు ఒక్క పథకం కూడా అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లు చెప్తూ కాలక్షేపం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు బుధవారం వెన్నుపోటు దినంను నిర్వహించారు. దీనిలో భాగంగా ద్వారకా సెంటర్ వద్ద నుంచి చిన్నగాంధీబొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్, పెద్దగాంధీబొమ్మ సెంటర్ మీదుగా శ్రీనివాస సెంటర్ వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస సెంటర్‌లో ప్రజలనుద్దేశించి ప్రతాప్ మాట్లాడుతూ వెన్నుపోటుకు ప్రపంచంలో కేరాఫ్ అడ్రస్ ఎవరైనా ఉన్నారంటే అలాంటి ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబేనని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్‌తో పాటు 143హామీలను తుంగలో తొక్కిన ఘనుడు చంద్రబాబని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ. 15లు ఇస్తామని కబుర్లు చెప్పారని, ఏడాది కాలం గడిచినందున మహిళలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.18వేలు బాకీ పడిందన్నారు. 50ఏళ్లు నిండిన బీసీలకు, ఎస్సీలకు పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని,ఏడాది కాలంగా ఎందుకు పింఛన్‌లు ఇవ్వడం లేదని నిలదీశారు. 60ఏళ్లు నిండిన వారికే ఇంత వరకు ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని విమర్శించారు. నూజివీడులో మైలవరం రోడ్డు నుంచి విస్సన్నపేట రోడ్డుకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 25కోట్లు మంజూరై భూసేకరణకు సంబంధించి అవార్డు సైతం పూర్తయిందని, ఈ ప్రభుత్వంలో ఏడాది కాలంలో ఇంత వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. ఏరియా ఆసుపత్రిలో రూ.25కోట్లతో నూతన భవనం నిర్మించడం జరిగిందని, దీనిలో 300ల బెడ్లు ఏర్పాటు చేసినట్లయితే జిల్లా ఆసుపత్రిగా మార్చడానికి వీలవుతుందని, ఎమ్మార్ అప్పారావు కాలనీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనంను నిర్మించి పది నెలలు అవుతున్నా ఇంత వరకు అందులో అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మార్చడం లేదన్నారు. ఈ ఏడాది మామిడి పరిస్థితి దారుణంగా తయారైందని, మామిడి రైతులకు ఎకరాకు రూ. 50వేలు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఆరు నెల్లలో పూర్తిచేస్తామన్నారే గాని ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు.అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి కార్యాలయ ఏఓ ఉదయభాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

## ధాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఒకటవ వార్డుకు చెందిన జనసైనికుడు మైలవరపు సోమేశ్వరావు భార్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి కుటుంబాన్ని బుధవారంరాష్ట్ర విప్,శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పరామర్శించి వారికి 50 వేల రూపాయలు నగదు ను వారి సొంత నిధుల నుండి ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆయన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చేపల రమేష్, తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,పుల్లా బాబి, అడప ప్రసాద్, మద్దాల మణికుమార్, నలగంచి రాంబాబు, మలపాక చిట్టి, బైనపాలెపు ముఖేష్, గోగు కిరణ్, బాలాజీ, ఐదవ, ఆరవ వార్డునకు చెందిన జనసేన పార్టీ ఇన్ చార్జీలు పాల్గొన్నారు.

## ఫీల్డ్ టెక్నీషియన్ ,ఎయిర్ కండిషనర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్** : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఫీల్డ్ టెక్నీషియన్–ఎయిర్ కండిషనర్" కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్ టర్మ్ కోర్స్ క్రింద "ఫీల్డ్ టెక్నీషియన్–ఎయిర్ కండిషనర్" కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈ నెల 9వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, వివరాలకు: 9493482414 నెంబర్ ను సంప్రతించాలని ఉగాది రవి తెలియజేసారు.

# వెన్నుపోటు దినంకు తరలివెళ్ళిన వైసీపీ నేతలు



**యలమంచిలిలి, మేజర్ న్యూస్:** వైసిపి అధినేత, మాజీ సిఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పాలకొల్లులో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి యలమంచిలి మండలం నుంచి వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైసిపి యలమంచిలి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు,ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ,ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ కవురు గోపి,పాలంకి శ్రీనివాస్ కంబాల సత్య శ్రీ, అడబాల రాము, మంద హరి, బొంతు వెంకట కర్ణారెడ్డి ,పొత్తూరి రంగరాజు,ఇలపకుర్తి నరసింహారావు,పెంటపాటి, గుడాల సురేష్ పోలుకొండ ఏరియా,తోట సుబ్బారావు,మల్లుల బుజ్జి, ఇనుకొండ మహేష్, కడలి ఏడుకొండలు, నల్లి నరేష్,మానుకొండ సోమరాజు, కుక్కల రామకృష్ణ గంధం సత్య కీర్తి,అడబాల రాము, మంద హరి,బొంతు వెంకట కర్ణ రెడ్డి పొత్తూరి రంగరాజు ఇలపకుర్తి నరసింహారావు గుడాల సురేష్ పోలుకొండ ఏరియా తోట సుబ్బారావు, మల్లుల బుజ్జి,ఇనుకొండ చిన్ని,దేవుళ్ళ సుబ్బారావు, ఇనుకొండ సుబ్బారావు ఇనుకొండ చిన్ని, పొన్నమండ ధర్మారావు దొంగ సుబ్బారావు,కడిమి బాలు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు మహిళ మృతి





**పెదవేగి, మేజర్ న్యూస్:** పాముకాటుకు మహిళ మృతి చెందింది. దీనికి సంబంధించి పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెదవేగి మండలం కూచింపూడికి చెందిన ఈర్ల రాటమ్మ (36) గతనెల 19వ తేదీన కూచిపూడి సమీపంలోని న్యాయంపల్లిలో ఓ రైతుకు చెందిన వంగతోటలో కూలిపనికి వెళ్లింది. తోటలో పనిచేస్తుండగా ఆమెను పాము కాటు వేసింది. వెంటనే ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడనుంచి మెరుగైన చికిత్సకు విజయవాడలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించడతో తిరిగి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొం దుతున్న ఈర్ల రాటమ్మ బుధవారం ఉదయం మృతి చెందింది. దీనిపై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## 6న ధర్మాజీగూడెం సెక్షన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం

**లింగపాలెం,మేజర్‌న్యూస్** : లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సెక్షన్ పరిధిలో ఉన్న 33/11కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్లో మరమ్మత్తుల పనుల కొరకు ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న, ధర్మాజీగూడెం, కాటమరెడ్డిపల్లి,కొణిజర్ల ,మఠంగూడెం ,టి.సి. హెచ్ఆర్ పాలెం అయ్యప్పరాజు గూడెం, కలరాయణగూడెం,గ్రామాలు పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును,కావున వినియోగదారులు గమనించి, డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

## 6న జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పెదవేగి,మేజర్‌న్యూస్** : పెదవేగి మండలం విజయరాయి సెక్షన్ జానంపేట సబ్‌స్టేషన్ పరిధిలోఉన్న జానంపేట ,జగన్నాధపురం, సింగవరం, ముత్తనవేడు , గ్రామాలకు మరమ్మతుల నిమిత్తం ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 7గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రజల సంతోషమే సంక్రాంతి : జనసేన నేత బాబీ



**కైకలూరు,మేజర్ న్యూస్**, సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయిన సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చారిత్రాత్మక విజయం అనంతరం సమిష్టి కృషితో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం పరిపాలన ఇది మంచి ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) అన్నారు.రంగవల్లితో మన ముంగిళ్లను అలంకరించే సంక్రాంతిని తలపించే విధంగా లాంటి వేడుకలను విజయవంతంగా చేయడం మనందరి అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ, తోట లక్ష్మి, నల్లగోపుల చలపతి, మంగినేని రామకృష్ణ, తులసి పూర్ణచంద్రరావు, ఆటపాక బుజ్జి, పుప్పాల సూర్య ప్రకాష్, మెడికల్ షాప్ కృష్ణ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీడ విరగడై సంవత్సరమైంది




**- తల్లిని,చెల్లిని కూడా వెన్నుపోటు పొడిచిన జగన్ : ఎమ్మెల్యే బొలిశెట్టి**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి వెన్నుపోటు దినం నిర్వహిస్తోందని, అయితే పీడ విరగడయి సంవత్సరం అయిందని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఏదో చోట జగన్ ప్రెస్ మీట్ పెట్టడం, జైల్లో ఉన్న వారిని పరామర్శించడం, మీఅంతు చూస్తాం మా ప్రభుత్వం వస్తుందంటూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మంచి ప్రభుత్వంగా ముందుకు సాగాలని ఉద్దేశంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలను వివరించేందుకు సమాచార ఏర్పాటు చేసామన్నారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టిన తర్వాత తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సందర్భంగా 'పీడ విరగడయింది' కార్యక్రమం చేపట్టాం అనిఅన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 150 కిలోమీటర్ల మేర రూ.19 కోట్లతో రహదారులపై గుంతలను పూడ్చాం. మాధవరం -అప్పారావుపేట, అప్పారావుపేట -జగన్నాధపురం, అప్పారావుపేట - వీరంపాలెం రహదారులను నిర్మించాం. పడమర విప్పర్రు రహదారిని పూర్తి చేసాం. అక్కడ నుంచి మరో మూడు కిలోమీటర్లు గణపవరం మండలం లో కలిసేలా రహదారి నిర్మాణానికి ఏర్పాటు చేశాం. బాదంపూడి ప్రత్తిపాడు రహదారికి నిధులు మంజూరు చేయించాం. ఇలా పలు రహదారులను నిర్మించాం. ఏలూరు కాలువ ఆధునికరణ పనులు జరుగుతున్నాయి. సొంత తల్లి చెల్లి వెన్నుపోటు పొడవడంతో పాటు ఎన్నికల ముందుసొంత బాబాయిని హత్య చేయించిన కేసు నడుస్తుంది. అటువంటి వెన్నుపోటు దారుడు జగన్ చంద్రబాబు, ప్రభుత్వం గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. తెనాలిలో గంజాయి అమ్ముకునేవారిని రౌడీషీటర్లను జగన్ పరామర్శించారు. జగన్ పై 23 కేసులు ఉన్నాయి. మరెన్ని కేసులు వస్తాయో తెలియదు అన్నారు. తాను భాగస్వామినై స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మాణం చేస్తున్నాం. 2014-19మధ్య 25 వేల ట్రాక్టర్లను బహితంగానికి సబ్సిడీపై అందించాం. వైసీపీ పాలనలో 3500 ట్రాక్టర్లను రైతాంగానికి ఇచ్చారు. 80 శాతం సబ్సిడీపై డ్రోన్లను అందిస్తున్నాం.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్లాబాబి,బైనపాలపు ముఖేష్, పాలూరు వెంకటేశ్వరరావు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన మొదలై ఏడాది సందర్బంగా రంగవల్లులతో హర్షాతి రేఖాలు



**భీమడోలు,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో బుధవారం'సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాల్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సంక్రాంతి తరహాలో, సాయంత్రం దీపావళి తరహాలో కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం ముంగిళ్ళలో రంగవల్లులు వేయడం కార్యక్రమం తో పాటు, గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ భోగిమంటల తరహాలో మంటలు వేశారు. సాయంత్రం దీపావళి తరహాలో ఇండ్ల ముంగిట దీపాలు వెలిగించారు. ప్రస్తుత ప్రభుత్వం పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు నియోజకవర్గ పరిధిలో గత సంవత్సర కాలంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చేపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు.రానున్న కాలంలో చేపట్టనున్న కార్యక్రమాల గురించి తెలిపారు.అనంతరం రంగవల్లుల పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన మహిళలకు శాసనసభ్యులు బహుమతులు అందజేశారు.

# చిన్న వెంకన్న సేవలో ఎమ్మెల్యే 'మద్దిపాటి'





**- ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్**: విశిష్టత కలిగిన చిన్న వెంకన్న ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బుధవారం ఉదయం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు తూర్పు గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు. దేవాలయ ఏఈఓ నటరాజ్ స్వామివారి జ్ఞాపికను అందించారు.అనంతరం దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాధపురం పురం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ప్రజలకు సంక్షేమం పాలన అందిస్తూ అభివృద్ధిలో నడుస్తుందని అన్నారు.రానున్న కాలంలో ఏ అడ్డంకులు రాకుండా అభివృద్ధి పథంలో నడవాలని చిన్న వెంకన్నను, లక్ష్మీనరసింహస్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు పోలిన శ్రీన,మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య,మాజీ జెడ్పిటిసి దేవరపల్లి వీరాస్వామి చౌదరి, హసీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, జడ్పీటీసీ శ్యామ్యులు,నాదెళ్ల వేణు, చింతమనేని హనుమంతరావు, నాదెళ్ల వెంకటేశ్వరరావు,దేవరపల్లి హేమంత్,పసుమర్తి సోమశేఖర్, బోట్ల సాయి,ఏపూరి కిషోర్,స్థానిక కూటమి నాయకులు,నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

# యోగాంధ్రలో ఉద్యానవన శాఖ అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది



**ఏలూరు,మేజర్న్యూస్** : యోగాంధ్రలో జిల్లా వివిధ మండలాలు ఉద్యానవనశాఖ అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది సుమారు 130 మంది పాల్గొన్నారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యస్.రామ్మోహన్ తెలిపారు. యోగాంధ్ర మాసవేడుకల కార్యక్రమాలలో భాగంగా బుధవారం స్థానిక వట్లూరు టిటిడిసిలో నిర్వహించిన యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొని యోగా అభ్యాసనాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యస్.రామ్మోహన్ మాట్లాడుతూ యోగాఒక్క రోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని ప్రతి రోజు కొంత సమయం కేటాయించాలని అన్నారు. యోగాసాధన చేయడం వల్ల హృదయ సంబంధఫిట్నెస్ పెరగడం,రక్తపోటు సాధారణీ కరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. అధికారులు, ఉద్యోగులు ప్రతిరోజు యోగా ఆసనాలు చేసుకుంటే మానసిక ఒత్తిడిని నియంత్రించువచ్చునని, వృత్తిలో మంచి ఫలితాలు సాధించి సంతృప్తిని పొందవచ్చునన్నారు.

# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న జనసేన నేత



**మొగల్తూరు,మేజర్న్యూస్** : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో గల బండీ ముత్యాలమ్మ అమ్మవారిని జనసేన నేత పోలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమం సందర్భంగాఆలయ అర్చకులు సాంప్రదాయంగావారిని ఆహ్వానించి కండువా వేశారు. ఆలయంలో పోలిశెట్టి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్ను పోటు - గొడ్డలి వేటు జగన్మోహన్ రెడ్డి



**కైకలూరు,మేజర్న్యూస్**, వెన్నుపోటు గొడ్డలి వేటు జగన్మోహన్ రెడ్డి పేటెంట్ హక్కు అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినంతో చేసిన కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని రంగాలను నిర్వీర్యం చేసి రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి నెట్టారని తెలిపారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేసి మత్స్యకారులకు వేట నిషేధి కాలంలో ఇచ్చే జీవనభృతిని 20వేలుకు పెంచి 259 కోట్లు ఆర్థిక సాయం అందించారని తెలిపారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు మాట్లాడుతూ 203 అన్నా క్యాంటీన్ తెరిపించి పేదల ఆకలి తీరుస్తున్నారని అలాగే కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు 990 కోట్లు కేటాయించారని మరో 4500 కోట్లతో పంచాయితీ రోడ్లు ,వివిధ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని గోపాలకృష్ణ, మోకా రాంబాబు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, ఒడుగు గణపతి, తిరుమాని చిన్నికృష్ణ, తిరుమల శెట్టి నాగరాజు, బొడ్డు వెంకటేశ్వరరావు, వాతాడి రాంబాబు, కోపనాతి శంకర్, పొన్నాల తాతారావు, తిరుమాని వీర్రాజు.పొన్నాల తాతారావు. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన





**766 మంది పై కేసులు - మూడు సార్లు విద్యుత్ చార్జీలు పెంపు - వెన్నుపోటు దినంలో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ధ్వజం**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వెన్నుపోటుదినంకార్యక్రమాలు తాడేపల్లి గూడెం వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ సత్యనారాయణ పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి పవన్ మెస్ మీదుగా ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కతీఫ్ కౌసర్ భాను కు వినతిపత్రం అందించారు. అనంతరం కొట్టు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ఏ రకంగా వంచించిందో, ఏరకంగా మోసగించిందో, ప్రతిపక్ష పార్టీగా గమనిస్తూనే ఉన్నాం. గతంలో పోలీస్ డిపార్ట్మెంట్ క్రైమ్ మీటింగ్ అంటూ పెట్టి నేరాలపై చర్చించేవారు. ఇప్పుడు యదేచ్ఛగా మద్యం అమ్ముతూ, ఎక్కడికి కక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తూ డాబాలు పెట్టి మద్యం ధరలు పెంచి ప్రజలను లూటీ చేస్తూ ఉంటే స్థానిక సీఐప్రేక్షక పాత్రవహిస్తూ మద్యంవ్యాపారస్తులకు అధికారులు కొమ్ముగాస్తున్నారన్నారు. ఇసుక ఉచితమన్నారు, ఇప్పుడు రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు. అడిగే నాథుడు లేడని కూటమి ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని ప్రభుత్వంపై కొట్టు సత్యనారాయణ నిప్పులు చెరిగారు. మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా వేల కోట్ల ఆదాయం వస్తే దానిని తాకట్టు పెట్టి ట్రెజరీని సైతం దళారుల చేతిలో పెట్టి ఈ ప్రభుత్వం అప్పు తెచ్చుకుంటుందని ఆరోపించారు. ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం 1 లక్షా 53 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది. ఈ అప్పు చేసిన డబ్బులు ఏంచేసింది అనేదానికి ఆధారాలు ఎక్కడా లేవు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు పర్యాయాలు కరెంట్ బిల్లు పెంచింది. ఇప్పుడు రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతుంది. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన 766మందివ్యక్తుల పైన హత్యాయత్నం, అత్యాచారం కేసు నమోదు చేశారు.

ఇందులో 390 మంది మరణించి ఉన్నారు. 440 మంది సోషల్ మీడియా యాక్టివిస్ట్ ల మీద కేసులు పెట్టారు. సూపర్ సిక్స్ పథకం ఏమైంది. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నాడు. విద్యార్థులకు ఉపయోగించే విధంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తే, ఈ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. బీసీ,ఎస్సీ,ఎస్టీలకు అందరికీ అన్యాయం చేసింది. సూపర్ సిక్స్ ఏమైంది. తల్లికి వందనం,స్త్రీశక్తి నిరుద్యోగ భృతి వ్యవసాయ దారులకు పెట్టుబడి 20వేల రూపాయలు ఇన్పుట్ సబ్సిడీలు ఏమయ్యాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రత్తి, వరి, పొగాకు, మిర్చి, ఉల్లి, టమాటో రైతులను ఈ కూటమి ప్రభుత్వం దగా చేసింది. ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రజలను మోసం చేసిందని దగా చేసిందని వెన్నుపోటు పొడిచిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6న భీమడోలు,సూరప్పగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు 33 /11కెవి సామర్థ్యపు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు , విద్యుత్తులైన్లకు అడ్డంగా ఉన్న కొమ్మలు తొలగించుట కార్యక్రమాలను ఈనెల 6వ తేదీ శుక్రవారం చేపట్టనున్నట్లు ట్రాన్స్కో ఆపరేషన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంబేద్కర్ తెలిపారు. దీని కారణంగా ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తాం అన్నారు. ఇదే క్రమంలో 11కెవి గుండుగొలను,పారిశ్రామిక,నాగ హనుమాన్ పారిశ్రామిక, సూరప్పగూడెం హెడ్ క్వార్టర్స్ ఫీడర్లతోపాటు సూరప్పగూడెం,పొలసానిపల్లి వ్యవసాయ ఫీడర్ల పరిధిలో మరమ్మత్తులు కొనసాగుతాయన్నారు. దీని కారణంగా భీమడోలు, పొలసానిపల్లి, సూరుప్పగూడెం, పాతూరు, దిగురుపాటి దెబ్బ ఆవాస ప్రాంతాలకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

# నేడు ఏలూరు నగరంలో 10వేల మొక్కలు నాటాలి






- కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు పిలుపు

ఏలూరు,మేజర్ న్యూస్ : పర్యావరణం-పరిరక్షణ దినోత్సవం లో భాగంగా ఏలూరు మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలో 10వేల మొక్కలునాటి. రాష్ట్రస్థాయి రేటింగ్‌లో ప్రథమ స్థానంలో నిలవడానికి అందరూ కృషి చేయాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎమ్ఆర్ పెదబాబు, ఇన్చార్జి కమిషనర్ జి.చంద్రయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాల ప్రకారంఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పదివేల మొక్కలు నాటాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు ఈ నెల 5వ తేదీన జరుగు పర్యావరణం పరిరక్షణ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెప్మా సీఈవోలు,సచివాలయ సెక్రటరీలు, మున్సిపల్ కార్పొరేషన్ అన్ని సెక్షన్ల అధికారులు,ఇంజనీరింగ్ సెక్షన్ డి.ఈ లు,ఏఈలు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు కలిసి పోనంగిలో ఉన్న డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో 300 మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొని గ్రూపుకి ఒక మొక్క చొప్పున, సచివాలయ సెక్రెటరీలు ప్రతి ఒక్కరూ ఒక మొక్క చొప్పున నాటి వాటి పరిరక్షణ బాధ్యత వారే తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇన్చార్జి కమిషనర్ జిచంద్రయ్య మాట్లాడుతూ పదివేల మొక్కలను ఒక ప్లాన్ ప్రకారం అన్ని సచివాలయాలకు పంపించడం జరుగుతుందన్నారు. రోడ్ల మీద ఎక్కడైతే చెత్త ఎక్కువగా పోస్తున్నారు ఆప్రాంతంలో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,ఎం.ఈ ఈ.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు :

**6 మద్యం సీసాలు స్వాధీనం**



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 6 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ బుధవారం నిర్వహించిన దాడులలో పోడూరు మండలం, మట్టపర్రు గ్రామంలో బి.రాజు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్,జి.రఘు ,సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

## సూపర్ సిక్స్ అమలు చేయకపోవడం ప్రజలకు వెన్నుపోటు కాదా?

**- వైసిపి నిరసన - తహసీల్దార్ కు వినతి**






**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కాలం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు,పథకాలు అమలు చేయకపోవడం పట్ల వైసీపీ శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా గురువారం వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా? అని గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా వైఎస్ఆర్సిపి ఇచ్చిన పిలుపులో భాగంగా వైసీపీ శ్రేణులు వైసీపీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు, అనంతరం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారంటూ, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలంటూ తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి,గుణ్ణం నాగబాబు, ఉచ్చుల స్టాలిన్, చెల్లెం ఆనంద ప్రకాష్, యడ్ల తాతాజీ, చిలుకూరి దత్తాత్రేయ వర్మ, మద్ద చంద్రకళ, కొర్రపాటి వీరాస్వామి, వినుకొండ రవి, శంకరాపు,శ్రీనివాస్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ర్యాలీ



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. 'చదవడం నాకిష్టం. గ్రంథాలయానికి రండి పుస్తకాలు చదవండి నినాదాలతో పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఈ ర్యాలీ కొనసాగింది. పుస్తక పఠనం కథలు చెప్పడం,యోగ క్లాసులు డాన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సుబ్బారావు గిల్లి శ్రీనివాస్, సూర్యం బాబు ,జీవన్ ,విక్టర్ ప్రవీణ్,ఆత్మరీరమ,పొన్నాడ సత్య శేఖర్ విజయ కామాక్షి తదితరులు పాల్గొన్నారు. ఈ వేసవిజ్ఞాన తరగతులులో పాల్గొన్న విద్యార్థులందరికీ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు గురువారం జరిగే ముగింపు సభలో అందజేస్తామని,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన వలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ఎల్ కుమారి కోరారు.

# సరైన వైద్యంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం




**– ప్రభుత్వ వైద్యాధికారులు,సిబ్బంది కృషి అవసరం : జిల్లా కలెక్టర్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం విష్ణు కాలేజీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని వివిధ వైద్య అంశాలు, పౌష్టికాహారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో డెలివరీలు చేయడం, మంచి వైద్య సేవలను అందించడం ద్వారా స్థానిక ప్రజలలో నమ్మకాన్ని పొందాలన్నారు.పీహెచ్సీలో డెలివరీకి వైద్యం దొరకదనే సందేహం ప్రజల్లో ఉండకూడదని, ఈ విధమైన కారణంతోనే ప్రైవేట్ హాస్పిటల్స్ కు ఒక వారం రోజులు ముందే వెళ్ళి జాయిన్ అవ్వడంతో చాలా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక డెలివరీకి ఖర్చు సుమారు యాభై వేలపైమాటే అని,ఈవిషయం వారిని ఆర్థికంగా దెబ్బతీస్తుంద న్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న పీహెచ్సీలలో డెలివరీలను కచ్చితంగా నిర్వహించాలన్నారు.మే నెలలో అత్యధిక డెలివరీలు నిర్వహించిన వేల్పూరు, పెనుమంట్ర, మంచిలి, లంకలకోడేరు, పోడూరు పీహెచ్సీల వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలను, ఎత్తు, బరువు పెరగని పిల్లలను, పౌష్టికాహార లోపంతో మరాస్మస్ వ్యాధి కలిగిన పిల్లలు ఈ మూడు కేటగిరిల పిల్లలను గుర్తించి సరైన వైద్యం, పౌష్టికాహారం అందేలా చూడటంతో పాటు, వారి తల్లులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లలకు విడివిడిగా గ్రోత్ చార్ట్ నిర్వహించాలని ఆదేశించారు. పుట్టుకతో తక్కువ బరువు కలిగిన పిల్లలు పాలు కోసం ఏడ్చిన ఏడకపోయినా ప్రతి రెండు గంటలకు ఒకసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు. అలాగే జెనెటిక్ ప్రాబ్లం కాకుండా ఎత్తు,బరువు పెరగని పిల్లలను ప్రభుత్వ పిల్లల వైద్యులకు చూపించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డిఐఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, డిపిఎంఓ సిహెచ్ ధనలక్ష్మి, ఏవో డాక్టర్ సిహెచ్ భావన, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ క్రాంతి, ఎస్.ఓ ప్రసాద్, మెడికల్ అధికారులు, సూపర్వైజర్లు, సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పట్టిసీమలో యోగాంధ్ర

**– నాలుగు పర్యాటక కేంద్రాల్లో అవగాహన : జిల్లా కలెక్టర్**



**పోలవరం,మేజర్న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీ గురువారం పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. బుధవారం పట్టిసీమలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మెరుగైన జీవన విధానం,ఆరోగ్య ప్రయోజనాల కోసం యోగా ప్రాముఖ్యతను ప్రతిఒక్కరికి వివరించి యోగాసనాలపట్ల ఆసక్తి కల్పించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో బాగంగా మే 29న ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో నిర్వహించుకోవడం జరిగిందని జూన్ 5వ తేదీ గురువారం పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద,ఈనెల 11వ తేదీన జంగారెడ్డిగూడెం గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం,గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద ఆయా తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పర్యాటక కేంద్రంలో పెద్దసంఖ్యలో ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు జిల్లాలో ఇంతవరకు 7,33,338 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జంగారెడ్డిగూడెం ఆర్డిఓ ఎం.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనవాణీ

**– పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలు స్వీకరించిన రెడ్డి అప్పలనాయుడు**



**మంగళగిరి/ఏలూరు,మేజర్న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నందు బుధవారం జనవాణీ జనసేన భరోసా లో భాగంగా పలు ప్రాంతాల నుండి వచ్చిన వారు తమ సమస్యల్ని జనవాణీ లో తెలిపారు. వీరి నుండి నేరుగా ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డిఅప్పలనాయుడు, ఉభయ గోదావరి జిల్లాల కో ఆర్డినేటర్ కసిరెడ్డి మధులత, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలను స్వీకరించిన రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టిన జనసేన జనవాణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. జనవాణీలో పలువురు తమ సమస్యల్ని చెప్పుకుంటున్నారని, వాటికి త్వరితగతిన పరిష్కారం లభిస్తుందన్నారు. ఈరోజు కూడా సుమారు 20 కు పైగా సమస్యలు తీసుకొచ్చారని, వాటిని ఆయా నియోజకవర్గాల్లోనీ సంబంధిత అధికారులకు పంపుతున్నామన్నారు. పవన్ కళ్యాణ్ గారు మంచి ఆలోచనతో ఈ జనవాణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ఈ జనవాణి కార్యక్రమం ద్వారా దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. జనవాణీలో ఈరోజు వచ్చిన అర్జీలను స్థానిక నాయకులకు, ఆయా సంబంధించిత అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# కాపు జేఏసీ అధ్యక్షుడుగా బండ్రెడ్డి



**టి.నరసాపురం, మేజర్న్యూస్:** పెద్దగుర్వాయిగూడెం గ్రామానికి చెందిన బండ్రెడ్డి రామకృష్ణ టి.నరసాపురం మండలం కాపు జేఏసీ అధ్యక్షుడుగా నియమితులయ్యారు. రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస నాయుడు పోలవరం నియోజకవర్గం టి.నరసాపురం మండల కాపు సంఘం జేఏసీ అధ్యక్షుడుగా తనను నియామకం చేశారని ఆయన చెప్పారు. రామకృష్ణ కేంద్ర రైల్వేశాఖలో ఉద్యోగంచేసి పదవీవిరమణ పొందారు. టి.నరసాపురం లైన్స్క్లబ్ సెక్రటరీగా కొనసాగుతున్నట్లు చెప్పారు. పదవీ విరమణ తరవాత సామాజిక కార్యక్రమాల్లో తనవంతు సహాయ సహకాలు అందిస్తున్నారు బండ్రెడ్డి రామకృష్ణ. తనమీద నమ్మకంతో కాపు సామాజిక వర్గంకు,ఇతర సామాజిక వర్గాలకు సేవ చేసే అవకాశం లబించటం ఆనందంగా ఉందన్నారు. తనకు కాపు సంఘం జేఏసీ మండల అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్రకాపు జేఏసీ చైర్మెన్అమ్మ శ్రీనివాస నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈవిషయంపై గ్రామస్తులు కాపు సామాజిక వర్గం, ఇతర వర్గాలవారు రామకృష్ణ కు అభినందనలు తెలిపారు.

# వైసిపి నేత పాలపర్తికి ఘన సన్మానం



**యలమంచిలి, మేజర్ న్యూస్:** వైసిపి వాలంటీర్స్ రాష్ట్ర విభాగం జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన పాలపర్తి సందీప్ కుమార్ ను ఆ గ్రామ వైసిపి నేతలు బుధవారం ఏనుగు వానిలంక గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇనుకొండ రవికుమార్,ఉల్లంపర్తి జాన్ బాబు, పాలపర్తి ఇమ్మానుయేలు, ఏనుగుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి : దేశం నేత నాయుడు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజ రామ్మోహన నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ఆయన బుధవారం సూర్య ప్రతినిధితో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో ఉపయోగమైన పోలవరం ప్రాజెక్టు, అమరావతి లాంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించకుండా కేవలం పథకాలతోటే ఐదేళ్లు గడిపేసారని దాని ఫలితంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గి అప్పుల ఊబి లో కూరుకుపోయిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన చేస్తేనే ఆదాయం సమకూరుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిపై దృష్టి సారించిందని, దీని ఫలితంగా రాష్ట్రంలో అనేక పరిశ్రమలు స్థాపనకు కృషి జరుగుతుందన్నారు. నిరుద్యోగం పెరిగిపోవడం వల్ల, యువత ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని, భవిష్యత్తులో అలా జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు




**రూ.31 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఇంటి దొంగతనం కేసులో ముద్దాయిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుంచి 31,83,588 రూపాయల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్న పోలవరం పోలీసు సిబ్బంది.

పోలవరం మండలంలోని జగన్నాథపేట గ్రామంలో జరిగిన ఒక ఇంటి దొంగతనం కేసును పోలవరం పోలీసులు ఛేదించారు. ఈకేసు దర్యాప్తులో దొంగిలించబడిన సొత్తును 29 లక్షల విలువ కలిగిన బంగారం,వెండి వస్తువులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే, 2025 మే 13న జగన్నాథపేట గ్రామానికి చెందిన శ్రీ పద్మనాభుని శ్రీనివాస గుప్త తన భార్యతో కలిసి వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరానికి వెళ్లారు. అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారి ఇంటి తాళాలు పగలగొట్టి, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, నగదును దొంగిలించినట్లు, సదరు ఆస్తి మొత్తం విలువ సుమారు రూ. 29,43,588 ఉంటుందని అంచనా వేయబడింది.

ఈ ఘటనపై పోలవరం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 42/2025, సెక్షన్లు 331(3), 305(ఎ) బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేయబడింది. ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పోలవరం డి.ఎస్.పి ఎం. వెంకటేశ్వరరావు, పర్యవేక్షణలో, పి. బాల సురేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలవరం నాయకత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా, 2025 జూన్ 3న పోలీసులు ఉసురుమర్తి గంగా జలం అనే నిందితుడిని తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ సమీపంలో అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నిందితుడు నేరాన్ని అంగీకరించి, దొంగిలించిన వస్తువులను దాచి పెట్టిన ప్రదేశాన్ని చూపించాడు.

నిందితుడి పాత ఇంట్లో ట్రంక్ బాక్స్‌లో దాచి ఉంచిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతను కొంత నగదును పేకాటలో ఉపయోగించినట్లు పోలీసులకు తెలిపాడు.స్వాధీనం చేసుకున్నఆస్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

బంగారం: 247.16 గ్రాములు – విలువ రూ.22,12,082

వెండి వస్తువులు 2.4 కేజీలు – విలువ రూ 2,71,506

నగదు: 7లక్షల రూపాయలు దొంగిలించబడిన మొత్తంమొత్తం రికవరీ. రూ.31,83,588 (ఇది దొంగిలించబడిన మొత్తం విలువలో 95.2 శాతం రికవరీని సూచిస్తుంది.

నిందితుడు ఉసురుమర్తి గంగాజలం గతంలో కూడా అనేక ఇంటి దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ప్రస్తుతం అతను పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో హిస్టరీ షీటర్‌గా నమోదై ఉన్నాడు.దర్యాప్తులో పాల్గొన్న బృందంలో పి.బాల సురేష్ బాబు (సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలవరం), ఎస్.ఎస్.ఎస్. పవన్ కుమార్ (సబ్–ఇన్‌స్పెక్టర్, పోలవరం), హెడ్ కానిస్టేబుల్ 1038 కె. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ 2197 జి.వి.వి.ఎస్. సత్యనారాయణ, పోలీస్ కానిస్టేబుల్ 2519 జె. బాబీ, పోలీస్ కానిస్టేబుల్ 2550 కె. కోటేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుల్ 1058 మురళి కృష్ణ పాలుపంచుకున్నారు.ఈ కేసులో వేగంగా దర్యాప్తు జరిపి, నిందితుడిని అరెస్టు చేసి, భారీ మొత్తంలో సొత్తును తిరిగి స్వాధీనం చేసుకున్న పోలవరం పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## మండల స్థాయి యోగ పోటీలు నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**– సుమారు 8 లక్షల యోగ రిజిస్ట్రేషన్లు : జేసి**



**భీమవరం,మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి యోగాంధ్ర 2025 నిర్వహణపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహిస్తున్న యోగ పోటీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు. యోగ పోటీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందనిహెచ్చరించారు.యోగఅభ్యాసనాలు చేసేం దుకు వీలుగా ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఒక యోగ ప్రాంగణం గుర్తించి, జిల్లాలో 5వేలకు పైగా రిజిస్ట్రేషన్ లు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 1,400మాత్రమే రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయటం జరిగిందని, మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. ప్రతి 70 మందికి ఒక ట్రైనర్ చొప్పున జిల్లాలో 5,800 మంది ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. నేటికీ జిల్లాలో సుమారు 8లక్షల మంది రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారని అన్నారు. అందరూ 3రోజులుపాటు యోగ శిక్షణలో పాల్గొనేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలంలోనూ నిర్వహించే యోగ ఆటల పోటీలు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు.

## విడ్డూరంగా ఉన్న మాజీ సీఎం జగన్ పరామర్శ తీరు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : పులివెందుల ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెనాలి పర్యటనపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు స్పందించారు. మంగళవారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి తెనాలిలో పరామర్శకి వెళ్లి ఆయన ప్రవర్తించిన తీరు విడ్డూరంగా ఉన్నదన్నారు.పరామర్శించిన వ్యక్తి వారి గృహాలను ముందుగా దర్శించాలి.ఆ కుటుంబానికి సభ్యులకి మనోధైర్యాన్ని కల్పించి వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేయాలి.ఆ పని చేయకుండా వైసిపి నాయకులు కేసులు గురించి మాట్లాడటం విడ్డూరంగాఉన్నదన్నారు. గతంలో వైసీపీ మంత్రులు,నాయకులు గత ప్రభుత్వంలో 2019 నుంచి 24 వరకు చేసిన అవినీతి, అన్యాయాలపై పూర్తి విచారణ చేసి ఆధారాలతో ఒక్కొక్కరిని అరెస్టు చేస్తున్నందున లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ముద్దాయిలు జగన్మోహన్ రెడ్డి పేరు ఎక్కడ బయట పెడతారో అనే ఉద్దేశంతో అమాయక ప్రజలను రెచ్చగొట్టి ప్రజల మధ్య తిరిగితే గతంలోలా ఓదార్పు యాత్ర చేస్తే అతని అరెస్టు చేయరు అనే ఆలోచనతో ఆయన ప్రవర్తిస్తున్న తీరు విడ్డూరంగా ఉందని ఆంజనేయులు ఆరోపించారు.విచారణ చేస్తున్న ముద్దాయిల స్టేట్మెంట్ ఆధారంగా ఆయన త్వరలోనే జైలుకెళటం తప్పదని గ్రహించి వేరే మార్గం లేక కూటమి ప్రభుత్వంపై నింద మోపాలనే ఉద్దేశంతో తెనాలి కార్యక్రమానికి బయలుదేరారు కానీ ప్రజలు ఆయన్ని ఆదరించే పరిస్థితుల్లో లేరని,దానికి ఉదాహరణ అక్కడ అన్యాయం జరిగిన దళిత మహిళ స్వరమే ఉదాహరణ అని పేర్కొన్నారు.

## ఖాళీ భూములు పేదలకు పంచాలి

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్** : అల్లంచర్ల రాజుపాలెం పంచాయతీలో (గ్యాపు ఏరియా) ఖాళీ భూములను పేదలకు పంచాలని సీపీఎం జిల్లా నాయకుడుగుండెల్లి వెంకట్రావు కోరారు. టి.నరసాపురంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆప్రాంతంలో అటవీ రెవెన్యూ శాఖలు గతంలో సర్వే చేయకుండా మిగిలి ఉన్న భూములను ఇటీవల అధికారులు సర్వే చేసి, సుమారు 1,100ల ఎకరాలు ఉన్నట్లు గుర్తించారన్నారు.అవి ఏపి గ్రామాలకు సమీపంలో ఉన్నాయో అధికారులు గుర్తించి వెంటనే వాటిని ఆయా గ్రామాల పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

## తీరిన తాగు నీటి కష్టాలు



**టి.నరసాపురం, మేజర్ న్యూస్**: వెలగపాడు ఎస్సీ కాలనీలో స్థానికులు ఎదుర్కొంటున్న తాగు నీటి కష్టాలుతీరాయి. ఆకాలనీలో కొద్ది కాలం క్రితం బోరు పాడవడంతో నీటి సమస్యతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. పంచాయతీ నిధులతో అక్కడ బోరుమోటారు ఏర్పాటు చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు బుధవారం దాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి జలపాలు, కార్యదర్శి రవి వర్మ స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల పనులు పునరుద్దరణ

**– సూర్య వార్తకు స్పందన**




**ఇరగవరం,మేజర్ న్యూస్** : 'విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎన్నో సమస్యలు' శీర్షికన సూర్య దినపత్రికలో మే 30న వెలువడిన వార్తకు విద్యుత్ అధికారులు స్పందించారు.మండలంలోని ఇరగవరం తణుకు రోడ్డులో కె.ఇల్లిందలపర్రు వద్ద 11కెవి విద్యుత్ లైన్ సామాన్య విద్యుత్ స్తంభాలకు వేయడంతో సైడ్ కి వాలిపోయి ప్రమాదకరంగా మారిన సంగతి తెలిసిందే. వీటిని పునరుద్దరణ చేసి అదే స్థానంలో హెవీ స్తంభాలకు వేయుటకు అధికారులు చర్యలు చేపట్టారు.వాన్‌బరి (డి.ఓ.సి.సిమికల్ ఫ్యాక్టరీకి వెళ్ళడానికి ఏర్పాట్లుచేసి ఆపనిని మధ్యలోనే వదిలేసారు. దింతో విద్యుత్ వైర్లు ప్రమాదాలకు నిలయం మారాయి. ఈ లైన్ లకు ఆనుకుని చెట్లు ఎక్కువగా పెరిగి పలుమార్లు మంటలు చెలరేగిన సంఘటనలు ఉన్నాయి.వీటిని బాగుచేసేపనిలో అధికారులు నిమగ్నమయ్యారు. రెండుమూడురోజుల్లో ఈ పనులు పూర్తవుతాయని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

### డివైడర్ పై నిద్రిస్తున్న వ్యక్తి మీద దూసుకు పోయిన లారీ





**ఏలూరు,మేజర్ న్యూస్** : డివైడర్ పై నిద్రిస్తున్న వ్యక్తి పైకి పార్సిల్ సర్వీస్ లారీ దూసుకుపోయింది దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం ఉదయం ఏలూరు జాతీయ రహదారిలో రత్నస్ దాబా సమీపంలో చోటుచేసుకుంది. మృతుడు ఏలూరు మంచినీళ్ల తోటకు చెందిన రొబ్బ చంద్రరావు (44) గా గుర్తించారు. అయితే ఈయన గత కొంతకాలం క్రితం ఇంటి నుండి వచ్చేసి ఇలా డివైడర్ పై నిద్రిస్తూ ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# 6 నుండి మెగా డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



## - అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లాలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పరీక్షలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీంఅస్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 30 వరకు 23 రోజులు పాటు 5 సెంటర్లలో కంప్యూటర్ బేస్డ్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు 16,634 మంది హాజరుకానున్నారని, మూడు సెషన్స్‌లో పరీక్షల నిర్వహణ ఉంటుందన్నారు. సబ్జెక్టుల వారీగా మొదటి సెషన్ ఉ.9.30 గం.ల నుండి ప్రారంభమై మ.12గంటలకు ముగుస్తుందని, 2వ సెషన్ 2:30 గం.ల నుండి ప్రారంభమై సా.5 గం.లకు ముగుస్తుందని, 3వ సెషన్ సా.4 గం.ల నుండి 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భీమవరం డిఎన్ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, దంతులూరు నారాయణరాజు కాలేజీ, తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజీ, శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్, నరసాపురంలో స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో మొత్తం ఐదు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు పదిమంది డిపార్ట్మెంటల్ అధికారులను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ 5 సెంటర్ల నందు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను కూడా మూసి ఉంచాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని రవాణా శాఖకు తెలిపారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, సెంటర్ల యాజమాన్యంతో మాట్లాడి జనరేటర్ లను కూడా ఏర్పాటు చేయించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందికి విధులను కేటాయించి అవసరమైన మందులను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడం ఉండరాదు అన్నారు.పూర్తిగా తనిఖీని అనంతరమే పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు.నిబంధనలు మీరి ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలోడిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు,డిఇఓ ఇ.నారాయణ,అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ఎన్.సత్యనారాయణ,విద్యుత్ శాఖ ఎస్.ఇఎ.రఘునాథ్‌బాబు, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంఅధికారులు,వైద్యశాఖ, రవాణా శాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకి కేరాఫ్ జగన్ రెడ్డి

## - రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** వెన్నుపోటు దినం అని కార్యక్రమాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయటమే ప్రజాస్వామ్య బద్ధంగాఎన్నుకోబడ్డ ప్రభుత్వాన్ని అనడం ప్రజలను, ప్రజాతీర్పించిన ఓటు హక్కును.అపహాసం చేయటమే అని రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమైక్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు విమర్శించారు. బుధవారం నరసాపురంలో ఆయనఒక ప్రకటన విడుదల చేశారు. వెన్నుపోటు దినంగా ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు పొడచిన వెన్నుపోటును గుర్తుతెచ్చుకోవాలన్నారు.రక్త మాంసాలు పంచిన తల్లిని వెన్నుపోటు పొడిచింది జగన్‌రెడ్డి కాదని విమర్శించారు.రక్తం పంచుకు పుట్టిన చెల్లిని బయటకు గెంటేయటం వెన్నుపోటు కాదా అని ఆయన ప్రశ్నించారు.మత్స్యకార సామాజిక వర్గానికి.217 జీవో తెచ్చి మత్స్యకారులకు వెన్నుపోటు పొడవటం కాదా అని పెద్దిరాజు అన్నారు.అమరావతి నిర్మాణానికి అసెంబ్లీలో మద్దతు తెలిపి తర్వాత అమరావతి నిర్మాణానికి అడ్డం పడటం వెన్నుపోటు కాదా అని,ప్రజలు 11 అసెంబ్లీ సీట్లకు పరిమితం చేసిన జగన్ కి ఇంకా బుద్ధి రాలేదని ఒక హార్దిక ఉగ్రవాది రాజకీయాల్లో ఉంటే ఇటువంటి ఆలోచనలు వస్తాయని కొల్లు పెద్దిరాజు విమర్శించారు.

# హామీలు మరచిన సిఎం చంద్రబాబు







## వెన్ను పోటు దినంలో ఎమ్మెల్సీ వంకా,మామిళ్ళపల్లి

ఏలూరు,మేజర్‌న్యూస్ : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరులో వెన్నుపోటు దినం కార్యక్రమం జరిగింది. సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసి హామీలు అమలు చేయకుండా లివెన్ను పోటు పొడిచారని నాయకులు ప్రసంగించారు.

ఏలూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నిరసన ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయంకు భారీగా తరలివచ్చారు. ర్యాలీగా చేరుకొని కలెక్టర్‌కి వినతిపత్రం అందచేశారు. ఆందోళన చేపట్టారు. ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయ ప్రకాష్ (జేపీ) ఎమ్మెల్సీ వంకా రవీంద్ర పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లోనగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెరుసు చిరంజీవి , నగర బీసీ సెల్ అధ్యక్షులు కిలాడి దుర్గారావు , జిల్లా అధికార ప్రతినిధి జాన్ గుర్నాథ్ , కార్పొరేటర్లు డింపుల్ ,జయకర్,తంగెళ్ళరాము, జిజ్జువరపు విజయనిర్మల, ఇనపనూరి కేదారేశ్వరి జగదీష్,తుమరాడ స్రవంతి,రియాజ్ అలీఖాన్ , సూర్య ప్రకాష్ ,ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,పార్టీశ్రేణులు,ప్రజలు పాల్గొన్నారు.

## కొప్పులవారిగూడెం
# గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం కొప్పులవారిగూడెం గ్రామ సర్పంచ్ చలపాటి మణి చెక్ పవర్ రద్దుచేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి వివరాలు ఇలాఉన్నాయి. కొప్పులవారిగూడెం గ్రామ సర్పంచ్ ఉన్న చల పాటి మణి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు వచ్చిన ఆరోపణలపై ఏలూరు డీఎల్పీవో చంద్రశేఖర్ గతనెలలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో సర్పంచ్ రూ.10,03,079లు మేర నిధులు దుర్వినియోగం అయినట్లు గుర్తించారు. దీనిపై డీఎల్పీవో ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలమేరకు జిల్లా పంచాయతీ అధికారి కె.అనూరాధ చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. చెక్పవర్ రదుకు సంబందించిన ఉత్తర్వులను సర్పంచ్ చలపాటి మణికి అందించామని పెదవేగి మండల ఈవో పీఆర్డీ అమీర్ సరిఫ్ తెలిపారు. దీంతోపాటు అప్పటి ఇన్చార్జ్ కార్యదర్శి వరప్రసాద్పై వచ్చిన ఆరోపణలపై షోకాజ్ నోటీస్ జారీ చేశామని ఈవోపీఆర్డీ షరీష్ వివరించారు.

# చారిత్రాత్మక తీర్పుకు ఏడాది : బొమ్మిడి సునీత



**నర్సాపురం,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రజలుఅపారమైన నమ్మకంతో, పూర్తి భరోసాతో,చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలోని కూటమికి,94 శాతం స్ట్రైక్ రేటుతో, చారిత్రాత్మక విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపతూ, సుపరిపాలన మొదలై, ఏడాది పూర్తి అయిన సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ విప్, బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో,పట్టణంలో, నిర్వహిస్తున్న మొదటి సంవత్సరం వేడుకలలో నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ బొమ్మిడి సునీతా నాయకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట పాలన అంతానికి ప్రజలు ఇచ్చిన తీర్పుకు ఏడాది పూర్తి అయ్యిందన్నారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు చిన్నారుల నృత్య ప్రదర్శనలను తిలకించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో దీపావళిని గుర్తు చేసేలా, నిర్వహించిన బాణా సంచా వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, గుబ్బల మార్రాజు, ఆకన చంద్రశేఖర్,కొల్లాటి గోపీ, సంకు భాస్కర్ నాయుడు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,బందెల రవీంద్ర, శిరిగినీడి రాజ్యలక్ష్మి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, బందెల భారతి, తోట అరుణ, కొలచన, గన్నాబత్తుల సత్యవతి, పద్మ,నిప్పులేటి తారక రామారావు, గంటా కృష్ణ, పోలిశెట్టి సాంబ, మౌలాలి ఖాన్, మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్య, తహసీల్దార్ ఐ వి వి సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పీడ విరగడయింది పేరిట సంబరాలు : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్** : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద పీడ విరగడయింది పేరిట సంబరాలు దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి సంబరాలు చేసిన జనసైనికులు, పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా పీడా విరగడయింది కార్యక్రమంతాడేపల్లిగూడెంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది ఏడాది క్రితం రాష్ట్రానికి ప్రాణవాయువు వచ్చింది నిరంకుశ ప్రభుత్వం నుంచి స్వేచ్ఛాయుత ప్రభుత్వం వచ్చిన రోజురానున్న నాలుగేళ్లు మంచి చేసే విధంగా కూటమి ప్రభుత్వం పాలన ఉంటుందని అన్నారు.